Reg. No. 1118.

పిడికిట్రికి అణా

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. THURSDAY, 6-1-1944 No. 2,

పోలిష్ సరిహద్దులలో సంకులసమరము

రష్యారంగములో పారిపోతున్న జర్మన్ సేనావాహినుల దిగ్బంధం

వైట్‌రష్యాలో సోవియట్ సేనల విజృంభణ

రష్యా సేనలను అడ్డుకొనరాదు

దేశభక్తులకు పోలండుప్రభుత్వం హెచ్చరిక

లండను, జనవరి 5 —

రష్యాసేనలను అడ్డుకోరాదని పోలెండు ప్రజలను హెచ్చరిస్తూ నేడు ప్రవాసంలో ఉన్నట్టి పోలెండుప్రభుత్వం ప్రకటించింది. పోలండు ప్రజాస్వాతంత్ర్యాన్ని, పోలండు ప్రజల హక్కులను, సోవియట్ యూనియను గౌరవిస్తుందని ఆశించింది. పోలండులో జర్మనీ నెడిరించి పోరాడే దళములు [illegible] రష్యనుసేనలతో [illegible] సంఘర్షణము కలిగితే [illegible] హెచ్చరించింది.

పోలండు, రష్యాలకుమధ్య తిరిగి విచ్ఛేదాంగమంత్రుల మంతనములు జరిగి సాధారణ రాయబార వ్యవహారము ఏర్పడితే, పోలండు ప్రభుత్వ సంకల్పసిద్ధికి అత్యధికంగా సహాయం చేకూరగలదని - లండన్‌లోని పోలిష్ ప్రముఖుల అభిప్రాయమని 'ఈవినింగ్ స్టాండర్డ్' విదేశాంగ వ్యవహార విలేఖరి ప్రకటిస్తున్నాడు

రష్యా-పోలండుల మధ్య ముందు ఒప్పందం జరిగి వుండి గనుక సోవియట్ సేనలు సరిహద్దుదాటివుంటే, రష్యనులతో దేశభక్త బృందములు కలసి శత్రువు నెదిరించి పోరాడివుండేవని, ఇప్పటికైనా అటువంటి ఒప్పందానికి కుదరడం ఉభయులకు చాల శ్రేయస్కరమని పోలండుప్రభుత్వం తన ప్రకటనలో విశదీకరించింది.

'రష్యనులది సత్సంకల్పమేనా?'

పోలండుప్రభుత్వపత్రిక వ్యాఖ్య

రష్యనుసేనలు పానిపేలకు పదిమైళ్లలో వున్నవని వార్త అందగానే, పోలండు ప్రభుత్వపత్రిక ఇలా వ్యాఖ్యానించింది "రష్యనులు పోలండు విముక్తికై బయలుదేరివస్తున్నారో, దేశంపై దండెత్తివస్తున్నారో లోకంతో జనసామాన్యానికి తెలియవలసివున్నది. ప్రాన్సులో కెమత్ర శాస్త్రబలము లు వెళ్ళివవనుకోండి. సగం ప్రాన్సు బ్రిటనులో ఉత్తరోత్తర కలిసిపోవలెననే మరతుమేకు అనిగ్రాన్సులో అడ్డుగుపెట్టిన వంటే లోకం ఏమంటుందో యోచించండి".

"పోలండు గతి ఏమి కానున్నదో తెలియదు పోలండు పట్ల యాల్టా వైఖరి దని భావిస్తితిపై ఆధారపడి వుంటుంది అందుచేత రష్యనుసేనలు పదిమైళ్లు దాటేలోపు గానీ, మిత్రమండలి సంధిభావమునకు సమరాంగణసమన్వయమునకు భంగంకలగదని సోవియటు ప్రభుత్వంవల్ల హామీ పొందడం వీరదుకైనా మంచిది"

లండను, జనవరి 4. —

పెర్జిచేపు పట్టణంలోని తూర్పుభాగమును జర్మనుసేనలు ఖాళీచేసి వెళ్లిపోయినవి జర్మను వార్తాసంఘమున్నూ, జర్మనుప్రభుత్వమున్నూ ప్రకటించుచున్నది.

పెర్జిచేపులో ఇంకను పోరాటము జరుగుచునే యున్నది. నగర తూర్పుభాగమును మాత్రం జర్మనులు ఖాళీచేయవలసివచ్చెను

రిప్యా - పోలెండు సరిహద్దు వద్ద రష్యనుసేనల ఒత్తిడి ఎక్కువగుచునే యున్నది. ఓలెస్కు వైపుకున్నూ, నోవోగ్రాడు వాలిన్‌స్కు వైపుకున్నూ ఇంకా పశ్చిమంగా ముందంజవేసి పోవుచున్న రష్యనుసేన నడ్డగించుటకు జర్మనులు మరొకరిణ్రశేణి సిద్ధంగా ఏర్పాటుచేసికొంటున్నట్లు యస్సోసియేటెడ్ ప్రెస్

5 లక్షల జర్మనుసేన బంధింపబడింది

మాస్కో, జనవరి 4.—

కైలయూనిర్కోవును ఆక్రమించినరష్యనుసేన అచటినుండి వేగంగా ముందుకు పోవుచుండుటచేత నీపరునదీవలయంవద్ద ఉన్న 5 లక్షల జర్మనుసేన ఎటుపోవుటకున్నూ దారిలేక చిక్కువడియున్నది రష్యనుసేనలు వైపుకు నోవోగ్రాడు వాలెన్‌స్కు వైపుకు పోవుచుండుటవల్ల జర్మనుసేన ఆరీతిగా బంధింపబడుచున్నది

ప్రస్తుతం రష్యనుసేన కెలయూనిర్కోవు నుండి ఆగ్నేయంగా 22 మైళ్లలోనున్న ప్లోస్కోయా వద్దకున్నూ 28 మైళ్ల దూరంలో ఉన్న స్లానిస్కీవద్దకున్నూ చేరెను జర్మనుసేనలు చెల్లాచెదరుగా పారిపోతున్నవి. పారిపోవుచున్న జర్మనుసేనలను రష్యనులు వెంటాడి తరుముచున్నారు జర్మనులు తమఆయుధసామగ్రిని ఎక్కడికక్కడ విడిచిపెట్టి పోతున్నారు

లిప్టోవు అను పట్టణమును రష్యనుసేనలు పట్టుకొనెను వినిట్సా అను రైలుజంక్షనును పట్టుకొనుటకు తూర్పువైపునుంచి రష్యనుసేన ప్రక్కగా వచ్చి చుట్టుముట్టుటకు సిద్ధంగా ఉంది. విన్నిట్సాకు తూర్పుగా

2- వ పేజీ చూడుడు

ఇండియాను చీల్చడంలో రాజీకితావులేనేలేదు

వైదిక హిందూప్రభుత్వస్థాపనకు హిందూమహాసభ ప్రయత్నిస్తోంది

గాంధిజీ, హిందూనాయకులపై జిన్నాగారి ఆరోపణలు

కరాచీ, జనవరి 5 —

అమృతసర్‌లో జరిగిన హిందూమహాసభాసమావేశమూ, బొంబాయిలో జరిగిన లిబరల్ ఫెడరేషన్ సమావేశమూ, గాంధీజి తెదితర కాంగ్రెసు నాయకుల ధోరణీ, వీటన్నింటివల్లా, మహమ్మదీయులకోర్కెల యెడ హిందువులవైఖరి ఏమీ మారలేదని స్పష్టంగా కనిపిస్తూవుంది

"ఆగస్టు తీర్మానంనుంచి ఒక్క అంగుళమైనా కదలటానికి గాంధీజీ సంసిద్ధంగా లేరు, అని రాజీప్రతినిధికి గత జనవరి 19 వ తేదీన వ్రాసిన లేఖవల్ల స్పష్టపడింది అప్పట్నుంచీ, గాంధీజిలో గాని, వెలుపలవున్న కాంగ్రెసువాదులలో గాని ఎట్టి మార్పూ రాలేదు. హిందూమహాసభ ఒకడుగు ముందుకేసి, భారతదేశంలో వైదిక హిందూప్రభుత్వాన్ని స్థాపింప నుద్యమించినట్లు అమృతసర్ సమావేశములో స్పష్టం చేసింది"

అని ముస్లింలీగ్ అధ్యక్షులు యం ఎ జిన్నాగారు నేడు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి తెలిపినారు

"లిబరల్ ఫెడరేషన్‌వారు తమ మామూలు ధోరణిలో, ఖచ్చితమైన సూచన లేమీ చేయక, ప్రజలు చేయవలసిన పనినిగురించి అస్పష్టమైన తీర్మానాన్ని గావించి[illegible]

"పాకిస్తాన్ కోర్కెను ఏదో విధంగా పాతెయ్యటమే ఈ సమావేశము లక్ష్యం ఇటి ప్రధాన ఉద్దేశ్యం ముస్లిం ఇండియాకు ప్రతికూలంగా, ఈ హిందూసంఘాలన్నింటికీ ఒకటే లక్ష్యం ఉంది. ఏదో విధంగా పాకిస్తాన్ కోర్కెను పడగొట్టి, మున్ముందు ముస్లింలు పాకిస్తాన్‌ను గురించి ప్రస్తావించడానికి వీలులేకుండా కాస్తూ, చేతులు బంధించి వేయగల ఒక ప్రభుత్వ విధానాన్ని సెలకొల్పటమే ఆ లక్ష్యం."

ఇలాంటి ప్రయత్నాలన్నీ నిరుపయోగమనీ, ముస్లింఇండియా, ముస్లిం లీగ్‌లు ఖచ్చితమైన అభిప్రాయానికి, నిర్ణయానికి వచ్చారనీ, పాకిస్తాన్ విషయమై అంగీకారం కుదిరితేనే, ముస్లింలు ముందు ఆలోచనలు చేయుదురనీ జిన్నాగారు తెలిపినారు.

"భారతదేశాన్ని భాగించే విషయంలో రాజీ అన్నదే లేదు "అని వక్కాణించినారు.

ఆ సమస్య పరిష్కారమైన మరుక్షణం, యుద్ధకాలములో తాత్కాలిక ప్రభుత్వస్థాపన, భారతదేశరక్షణ, యుద్ధనిర్వహణం, మొదలగువాటిని గౌరవప్రదమైన మరతులపై, విచారించడానికి ముస్లింలీగు తయారుగా వుంటుందన్నారు

పాకిస్తాన్‌ను నిర్వచించమని అ జిన్నాగారిలా చెప్పినారు

"ముస్లింలీగ్ సమావేశాలలో గా అధ్యక్షు ప్రసంగాలలో లెక్కకు సార్లు నిర్వచించాను 1940 లో ల రులలో గావించిన తీర్మానాన్ని అనుస విభాగంచేయాలి ముస్లింలు అధికస కులుగా వున్న రాష్ట్రాలు కలసి ఒకస్వ రాజ్యంగాను మిగతా ముస్లింతిక దేశమూ ఒక రాజ్యంగాను ఏర్పడాలి విధంగా పాకిస్తాన్, హిందూస్థాన్ రెండు స్వతంత్రరాజ్యాలు వుంటవి

ప్రస్తుత ప్రతిష్టంభనాన్ని పరిష్కరించడానికి మీరేమైనా ప్రయత్నిస్తారా అ జిన్నాగారిలా సమాధానం చెప్పారు.

"ఎవరితో నేను రాజీ సంప్రతిం ప్రారంభించాలి? హిందువులకు ప్రతినిధి వుండేవారు ఒకరు కనిపించాలిగదా సంప్రతించాలంటే కాని వివిధ హిందూ సంఘముల రాజకీయలక్ష్యములు వారిలో వారికే ఏకీభావంలేదు ఇక వారా మహానిర్లక్ష్యంగా వున్నారు"

ద.ఆఫ్రికా తెల్లవారికేవరికీ ఉద్యోగమివ్వకూడదు

కలకత్తా కార్పొరేషను నిర్ణయము

కలకత్తా, జనవరి 5 —

దర్బానుపట్టణ మునిసిపలు సరిహద్దులలో భారతీయుల ఎడ దక్షిణాఫ్రికా ప్రభుత్వము చూపిన జాతివిశేదభావములకు ప్రత్యామ్నాయంగా కలకత్తా కార్పొరేషనువారు దక్షిణాఫ్రికా యదారోపియను లెవరికి తమ శాఖలలో ఏవిధమైన ఉద్యోగము ఇవ్వకూడదను విధానమును నిర్ణయించుటేగాక ఆ కార్పొరేషను పరిహద్దులలో ఏవిధమైన స్థిరాస్తిని వారి పేరులో నమోదుచేయకూడదని మరొకరికి వారి పేరునుంచి చెందనీయకూడదని నేడు నిర్ణయించిరి బెంగాలులో ఉన్న ఇతర స్థానికసంస్థలు కూడ ఇదే విధానమునల ంబించవలెనని కోరుతూ ఈ తీర్మానము క్రాస్ని ఆయాసంస్థలవారికి పంపి, దక్షిణాఫ్రికా ప్రభుత్వ చర్యవలన భారతీయుల తీవ్ర నిరసన భావమును తెలుపవలెననిరి

ప్రస్తుతము కార్పొరేషనులో ముసిలిము లీగ్ పార్టీ నాయకుడు, పూర్వాపు మేయరుగా ఉన్న ఎ ఆర్ సిద్దికిగారు ఈ తీర్మానమును ఉపపాదించిరి

ఈ సందర్భంలో ఇండియామంత్రి, ప్రధాని వైఖరులనుబట్టి మంచి జరుగునను ఆశ తనకు లేదనీ, భారతప్రభుత్వంవారు, ప్రతీకారచర్యి, పరస్పర సౌకర్యములు అను పదములతో కాలము వృథాపుచ్చుచున్నారనీ, తమ సామ్రాజ్యాన్ని సంరక్షించటానికి పోరాడుతున్న వారిని సమానస్థులుగా చూడటానికి వారు సంశయించటం సిగ్గుచేటనికి.

ఇండియా ఆశయాలయెడ ఆస్ట్రేలియా సానుభూతి

అనతికాలంలో స్వతంత్ర భారతదేశస్థాపన

క్రొత్త బెంగాల్ గవర్నర్ కేసి భావాలు

లండను, జనవరి 5:—

చరిత్రప్రసిద్ధమైన, గొప్ప వైజ్ఞానిక సాంప్రదాయం గలిగిన భారతదేశమునకు ఈ విషమసమయంలో తను గవర్నరుగా వెళ్ళడం తన అదృష్టమేనని అంటూ బెంగాల్ గవర్నరుగా నియామకమైన కేసి ఇలా నేడు రాయిటర్ విలేఖరితో ప్రకటించాడు: "ఇండియాకు త్వరలో ప్రయాణమవుతాను. అక్కడకు వెళ్ళి, అక్కడి వారితో పరిచయ భాగ్యం లభింపజేసుకుని, వారి స్నేహ వాత్సల్యములను పొందగలనని అమితంగా ఉత్సాహపడుతున్నాను.

"ఇండియాను సరిగ్గా ఇదివరకు నాకంటె ఎక్కువగా ఏమీ తెలియరు. మొత్తాన ఇండియా సంగతి పెద్దగాడేమీ అన్నవిషయం నేను గ్రహించకపోలేదు. భారతదేశపు చరిత్రప్రసిద్ధ వైజ్ఞానిక సాంప్రదాయం నేనెరుగుదును. అందులో బెంగాల్ వహించిన పాత్రనూ నే నెరుగుదును."

పిమ్మట బెంగాల్ యుద్ధ సమాచారం, ఇండియా యుద్ధసన్నాహములనుగురించి కొంతసేపు ప్రస్తావించి కేసి ఇలా ప్రకటించాడు. "భారత రాజకీయసమస్యలతో నాకిప్పటికి పరిచయంలేదు గవర్, వాటిని విషయం నేనిప్పుడేమీ చెప్పలేను. ఆయా సమస్యలలోగల చిక్కులను తొలగించుకోవానికి భారతీయులు చేస్తూవచ్చిన ప్రయత్నములను శ్రద్ధాసంపులై డొమినియన్ ప్రభుత్వములు పరిశీలిస్తూవచ్చినవి. సంపూర్ణమైన స్వపరిపాలనకు నేడు గలిగిన అవకాశాన్ని గైకొని భారతదేశం డొమినియనులతో సరిసమాన ప్రతిపత్తి గలిగి వ్యవహరించగలదని ఆశిస్తున్నాను.

"ఇండియాలో ఆస్ట్రేలియాకు శ్రద్ధ మిక్కుటము. కాన్‌బెరాకు హైకమిషనరును పంపవలసినదని ఆస్ట్రేలియా ఇండియా ప్రభుత్వాన్ని కోరివున్నది. ఆస్ట్రేలియా ప్రభుత్వ వాత్సల్యానికి ఇదొక నిదర్శనం. ఢిల్లీలో ఆస్ట్రేలియాపక్షాన హైకమిషనరుగా నా మిత్రుడగు సర్ జెనన్ మాకేను నియమించడమైనది. మొత్తాన ఇటువంటి బహుక్లిష్టమైన తరుణంలో ఇండియాను బ్రిటిషుప్రభుత్వం పంపడం మహాభాగ్యమని నా తలంపు."

జపాన్ ప్రజలకు సయుద్ధానంతరవ్యవస్థ

చైనాప్రజలకూ, సైనికులకూ నూతనవత్సర సందేశము

సంగ్‌కింగ్, (కేబిల్) జనవరి

'జపానులోని సైనికవాదులను పూర్తిగా వూడ్చిపారేయాలి జపాన్ జ్యాంగ వ్యవహారాల్లో దురాక్రమణలకు స్థానంలేకుండా చేయాలి జపాన్ నిర్మాణానికి ముందుజరగాల్సింది ఇదే' కెయిరోలో సమావేశంలో నిర్ణయమైనుంది తరువాత జపాన్‌ప్రజలే తమ కొత్త రాజ్యాంగవిధానం కావాలో నిర్ణయించుకోవచ్చు'

అని జనరల్ చాంగ్‌కైషేక్ చైనాలకూ, సైనికులకూ ఇచ్చిన నూతనసంవత్సర సందేశంలో తెలిపినారు

ఏషియాలో జపానువారిని చుట్టు వేయాల్సిన భారం చైనా సైనికులపైదని వీరు హెచ్చరిక చేస్తున్నారు

"జపాన్ సాగించు ఆత్మసంరక్షణ యుద్ధంలో చైనారంగాన్ని తుదిగ్రాసిగా జపాన్ చేసుకుంటుంది. మహాడిగా, పట్టుదలగా, భీకర సంగ్రామం చేస్తుంది. కెయిరోలో నిర్ణయమైన పూన్ని అనుసరించి యుద్ధం సాగించితే పసిరంగంలో జపాన్ బేమరతుగాలాంగి తప్పదు. లేదా జపాన్ సేనలు పూర్తి ధ్వంసమై పోతాయి."

తమ సందేశాన్ని ముగించుతూ మిత్రజ్యాల సంయుక్త కృషివల్ల జపాన్ నీల పతనం అనివార్యమౌతుందనీ అది 1 లో ప్రారంభం కాగలదని జనరల్ తెలిపినారు.

మోటారు కారులను అమ్మే అధికారం

ఢిల్లీ, జనవరి 4.—

ప్రైవేటుగా మోటారు కారులను అమ్ముటకు కూడా రాష్ట్రీయ ప్రభుత్వపు రహదారీ శాఖాధికారుల అనుమతి ఉండాలి. వారు నిర్ణయించిన ధరలకే ప్రయివేటు మోటారులను అమ్మవలెను. అట్టి అధికారమును రాష్ట్రీయప్రభుత్వములకు యివ్వవలెనని ఇండియాగవర్నమెంటువారు ఆలోచిస్తున్నారు. మోటారుకారులను గాని మోటారు కారుల వివిధయంత్ర భాగములను గాని నిల్వ చేసికొనియుంచుట కూడదని నిషేధించుటకు కూడా వ్యాపారదారుల నిల్వ నిషేధపు ఆర్డినెన్సును ఇండియాగవర్నమెంటువారు వర్తింపజేయుదున్నారు.

నరేంద్రమండలి స్థాయిసంఘ సమావేశం

కొత్తగా ఏర్పడిన నరేంద్రమండలి స్థాయి సంఘముయొక్క ప్రథమసమావేశము యీ నెల ఢిల్లీలో 16 వ తేదీని 17 తేదీని జరుగును.

పరిస్థితులు వృద్ధి అగువరకు

రాబిన్‌సన్స్

పేటెంటు బార్లీ

సప్లయిలకు కట్టుబాటు చేయబడినదని ప్రచురణచేయుటకు చింతిల్లుచున్నాము.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

నాణ్యము, బరువు, చౌకధరలకు

రోషణ సబ్బులనే తప్పక వాడుడు.



రోజ్ - ది రాక్స్

కార్బాలిక్ 36%

సోల్ ఏజంటు :—

ఆర్. ఎన్. రాజన్,
43, బందరువీధి, మద్రాసు.

ప్లాంట్లు యిప్పటికి మూడేండ్లకు పై అమ్మకమౌతూవున్నవి. ఇండి మొత్తములో 4000లకు పై బడ్డ ప్లాంట్లు వాడుకలోవున్నవి. ఇండిం ట్రక్కు యజమానులు,—వీటి ఉత్క పొందివున్నారు. టి.వి.యస్. తరహా గాస్ ప్లాంట్లు తయారుచేయ

టి.వి.యస్. యూనిట్లను ప్రత్యక్షము

విశే

• సులభమైన స్టార్టింగ్: ఇతరము న్న చాల తక్కువ కాలము పట్టును.

• ట్రిపుల్ ఫిల్టరేషన్: మంచి నిజ మైన గాస్: ప్లాంటును సరిగా అప్డేటు దానికి చాలా తక్కువ ఖర్చు.

• నీటైన స్వరూపము: ఇతరవ

ప్రొడ్యూసర్ గాస్ మోడల్బుకొనే ముందు

టి. వి. సుందరం అయ్యం

మదురై & మద

పోలెండులోనికి రష్యను సేనల ప్రవేశం

1-వ పేజీ తరువాయి

నున్న స్కోర్మోగోష్కీ వద్దకు రష్యను సేన ఇప్పుడు చేరింది. నీళ్ళలా పద్దనుంచి నికోపోలువరకు విస్తరించియున్న జర్మను సేన అనట చాలా చిక్కులపాలై యున్నది.

నీసరువది వలయములోని జెర్కాసీ మొదలుకొని దక్షిణమున నికోపోలు చేరువరకు రష్యను సేన ఒక్కుమ్మడిగా ముందుకు విజృంభిస్తోంది. నీసరువదీ వలయంవద్దను కైర్మియాలోను పరశి లక్షల సేననిక్కబడియున్నది. రష్యాలోని ఒడెస్సానుంచి పోలెండులోని క్రాకోమీదుగా జర్మనీలోని బర్లిను వరకు పోయే రైలు మార్గం కలదు. ఈ రైలుమార్గం ఇంకా జర్మనుల వశముండే యున్నది.

విన్నిట్సాను రష్యనులు ఆక్రమించినట్లయితే, జర్మనీకా రైలుజంక్షనుకు రష్యనులు పోలరు. బెర్డిచేవు త్వరలోనే రష్యను వశము కానున్నది. బుడెస్సానుంచి పోలెండుకు పోయే రైలుమార్గమును ఆక్రమించుటకు రష్యనుసేన ముందుకు అనగా దక్షిణంగా పోతున్నది.

జర్మనుల శీతకాల రక్షణశ్రేణి భేదింపబడినది

శీతకాలంలో జర్మను సేన స్థిరంగా నుకాలు వేయుటకు నిర్ణయించుకొన్న రక్షణశ్రేణిని రష్యనులు భేదించారు, అని ఒక జర్మను సైనికాధికారి ఒప్పుకొన్నాడు.

బర్లిను నగరంలో బ్రిటిషువిమానాలు వేసిన బాంబులవల్ల మంటలు మండుచున్న సమయంలో జర్మను విదేశాంగ కార్యాలయంలోని ఒక అధికారి జర్మనీకి తూర్పు పైపును పడమటి పైపునను కూడా రాబోయే యుద్ధపరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయని పేర్కొనెనాడు.

రష్యనులు పోలెండు సరిహద్దులను భేదించుకొని పోయిరి

రష్యాలోని కోకోసైనునుంచి పోలెండులోని చుర్చీ వరకుపోయేరస్తామీదుగా రష్యనుసేన ముందుకుపోయి పోలెండు సరిహద్దులను భేదించి పోలెండులో ప్రవేశించెను.

మరొక రష్యనుసేన రష్యాలోని లటామీదుగా సోవోమీదుగా పోలెండులోని వార్సాకు పోయేరస్తామీదుగా పోయెను. సోవోగ్రాదు వారెంస్కుకున్నూ పోలెండులోని కోజెక్కుకున్ను మధ్య ఉభయసేనలకు పోరాటం జరుగుచున్నది. పోలెండు సరిహద్దులను దాటి 15 మైళ్లు లోపలకు పోయినయెడల కోజెక్కు అనే పట్టణం కలదు.

ఉత్తరరష్యాలో రష్యను పురోగమనం

ఉత్తరరష్యాలో రష్యనుసేన ప్రోపోయిస్కు పట్టణమునకు పడమరగా విజృంభించుచున్నదని జర్మను వార్తాసంఘము ప్రకటించెను. మోగిలేవుకున్నూ రాగాచేవుకున్ను మధ్య రష్యను సేన విజృంభించుచున్నదని జర్మను వార్తాసంఘం తెలియజేయుచున్నది.

రష్యనుసేన నోవోసాకోల్స్కీకి పుష్టోష్కా రైలుమార్గమును పట్టుకొనుటకై ముందుకు పోవుచున్నది.

బల్గేరియాలో పాత ప్రభుత్వమే స్థిరం

లండను, జనవరి 5.—

బల్గేరియాలో కొత్త ప్రభుత్వం ఏర్పడిందన్న వార్త నిజంకాదని తెలియవచ్చింది: ప్రిన్స్‌కిరిల్ నిర్బంధంలో లేడు. జెలిజోవ్ ప్రధానమంత్రిత్వం క్రింద పాలకవర్గం సంపూర్ణంగా ఇంతవరకు జర్మనీపక్షపాతిగానే వున్నదని వినికిడి. దేశంలో రైలు మార్గము లన్నీ జర్మను మిలిటరీ ఆధిపత్యపు అజమాయిషీలో వున్నవి. తూర్పు పైపుకు, దక్షిణ దేశపు రైళ్లలో జర్మనులు విపరీతంగా మిలిటరీ సరఫరాలు పంపుతున్నారు.

సోఫియా-సలోనికా రైలు మార్గంపై మిత్రరాజ్యవిమానాలు బాంబులు వేసినవి. శత్రువిమానములతో కొంత సంఘర్షణ జరిగింది.

యుద్ధానంతర పునర్నిర్మాణ కమిటీ

(స్వకీయవిలేఖని)

ఢిల్లీ, జనవరి 4:—

ఇండియా ప్రభుత్వంవారు నియమించిన యుద్ధానంతర పునర్నిర్మాణ కమిటీ ఢిల్లీలో ఈ నెల 8 తేదీన సమావేశమగును. వైస్రాయి అధ్యక్షత వహించును.

ఆయా రాష్ట్రములలో యుద్ధానంతరం జరుగవలసిన పునర్నిర్మాణకార్యములను పరిశీలించి తెలిసికొను నిమిత్తమై ప్రత్యేకంగా కొంత సిబ్బందీ ఏర్పాటు చేయబడ్డారు. వీరు ఉద్యోగులు ఆయారాష్ట్రములలో పర్యటనము చేసి పరిశీలన చేస్తారు.

ఇండియా ప్రభుత్వ కార్మికవ్యవహార శాఖ

ఢిల్లీ, జనవరి 4.—

ఇండియా ప్రభుత్వమునకు కార్మిక వ్యవహారాలకు సంబంధించిన ఎడ్వర్డ్ బెంటన్ గారు నియమింపబడిరి. డి. టి. లాక్‌గారు తిరిగి బంగ్లాదేశపు కార్మికశాఖామంత్రివర్గంలో చేరుటకు వెళ్లిపోయినందున వారిస్థానంలో ఇండియాకు తిరిగివచ్చి బ్రిటిషుగవర్నమెంటు ఇంగ్లాండులో కార్మికశాఖామంత్రివర్గమునకు చైర్మనుగా పనిచేశారు.

బెంగాలు రాష్ట్ర ఆహార విధానము

1-వ పేజీ తరువాయి

బెంగాలు మంత్రివర్గ ఉద్దేశమనీ, (4) పరిస్థితులు కనుక అభివృద్ధిచెందనట్లయితే సెక్షను 93 అమలు జరుపబడుననీ ఈ ప్రత్యేకవిలేఖరులకు తెలియజేయబడినట్లున్నది.

సర్ జె. పి. శ్రీవాస్తవగారు కలకత్తా రాగా వారితో మొదటివిషయమునుగురించి చర్చ జరిగినపుడు ఒకపక్షం పత్రికలు, రాజకీయవర్గాలు తెలిపిన అభ్యంతరములను వారు తెలిపిరి. బెంగాల్ ప్రభుత్వము "ఆకున్" పంటను సేకరించటానికి దీర్ఘాలోచనానంతరము చేసిన ఏర్పాటులను పడగొట్టటానికే ఈ అభ్యంతరముల ఉద్దేశమైనట్లున్నది. ఇలా చేయడంవల్ల, యెవరైతే బెంగాలు క్షామానికి కారకులైనారో వారే లాభం పొందటానికి వీలవుతుంది. ఇక రెండవదానినిగురించి చెప్పవలసినది. కేంద్రప్రభుత్వమువారు కలకత్తా పరిసరప్రాంతములన్నిటికీ ఆహారవస్తువులను సరఫరా చేయుదుమని చెప్పినపుడు స్థానికనిలువలందు తగినంత సరకులేదని వారెల్లా అన్నారా అని ఆశ్చర్యంగా ఉన్నది. వారాసంగతి మరచినట్లున్నది. ఈ ప్రాంతములందు లేమనింగు అమలు జరుపడానికి తగినంత సరకును కేంద్రప్రభుత్వము సరఫరా చేయని ఎడల దానికి వారే నిందార్హులు.

వారు చెప్పిన మూడవవిషయం వారి నిజప్రవృత్తిని వెల్లడి చేస్తున్నది. మాకు తెలిసినంతవరకు బెంగాలుప్రభుత్వము ధాన్యవ్యాపారమునకు ఏలిన ముప్లిముల దుకాణముల సంఖ్య చూచిన దామాయిపాగా వారిసంఖ్య చాలా తక్కువ. బహుశః ఈ చిన్నసంఖ్య కూడా న్యూఢిల్లీలో ఉండే హిందూమహాసభా ప్రతినిధులకన్నెర్రగా ఉందికాబోలు! బెంగాలు మంత్రివర్గానికి ఈవిధంగా మతద్వేషభావాలను అంటగట్ట ప్రయత్నించటం కృత్రిమ లక్షణమే కాక వారికే అలాంటి బుద్ధులున్నాయి అని విదితమవుతున్నది.

న్యూఢిల్లీవారు హఠాత్తుగా సాంఘిక విభేదభావములను అనుసరించి ఉద్దేశాలను రేకెత్తించటము ఆశ్చర్యంగా ఉన్నది. ఆ స్టేట్ వివరాలను గురించి ఇపుడు మేము చర్చించదలచలేదు. 1943 క్షామ బాధ్యతను గురించి చర్చించే సమయం వస్తుంది. కాని రాష్ట్రపరిపాలనా విషయంలో ఈ విధంగా కనుక జోక్యం కలుగచేసికొన్నట్లయితే 1944 సం॥లో మరొక క్షామం రాగలదని న్యూఢిల్లీ అధికారులకు హెచ్చరికచేయటం మా ధర్మమని ఎంచుకున్నాము. రాజకీయమైన సాంఘికమైన ఉద్దేశములను పురస్కరించుకుని కనుక అడ్డంకులను కలుగజేసి బెంగాలు మంత్రివర్గ కార్యక్రమమును భగ్నపరచిన ఈ రాష్ట్రంలో జరిగే జననష్టానికి కష్టములకు కేంద్రప్రభుత్వాన్నిగాని, వారి తరఫున పనిచేసే వారినిగాని ఈరాష్ట్రవాసులు బాధ్యులుగా ఎంచెదరు.

బెంగాలులో మంత్రివర్గ పరిపాలనను అంతరింపజేయడానికి గాను కొందరు న్యూఢిల్లీలో పెద్ద పదవులను ఆక్రమించిన తమ మిత్రులద్వారా బెంగాలు మంత్రివర్గానికి వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నారన్నది నాలుగో నిందని చూస్తేనే గోచరిస్తున్నది. తాము జోక్యం కలుగజేసికోటంవల్ల పరిస్థితులు చక్కబడక, చెడిపోవునని, ఆ సమయం చూచుకుని సెక్షను 93 అమలు జరిపింపవచ్చుననీ న్యూఢిల్లీవారి ఉద్దేశము. ఇదివరకు మేము ప్రతికూలపక్షంలో ఉన్నామని సెక్షను 93 చెదరింపు మామీద పనిచేయదని వారు గ్రహించెదరు గాక. అయితే ఒక సంగతి బయటపడుతుంది. రాష్ట్రస్వాతంత్ర్యము అనేదాని నిజస్వరూపము కేంద్రప్రభుత్వం ముందర అది ఎంతవరకు నిలువగలదో తేలుతుంది. సర్ జే. పి. శ్రీవాస్తవగారు ఆహార సమస్యవిషయంలో రాజకీయులను జోప్పించి, రాష్ట్రమంత్రులతో అనవసర తగాయిదాలను కలిపించిరి. కాబట్టి వారు ఆహారశాఖను తమకంటె విశ్వాసపాత్రులైన వారికి వప్పగిస్తే అందరికీ క్షేమమని తలచెదము.

ఇండియాలో సైన్సు పెంపు

న్యూఢిల్లీ, జనవరి 5.—

ఆధునిక జీవనసరణికి శాస్త్రజ్ఞానపు విలువను గ్రహించి రాజకీయవేత్తలు అర్థబలం అంగబలం సమకూర్చుకొని, విజ్ఞానవేత్తల సహకారంతో దేశాన్ని అభివృద్ధిపరచుటం అత్యంతావశ్యకమని ఇండియాప్రభుత్వ సలహాదారుడు ప్రొఫెసర్ ఎ. వి. హిల్ నేడు ఇండియన్ సైన్సు కాంగ్రెసుసభలో ప్రసంగించాడు.

బెంగాల్ శాసనసభ

కలకత్తా, జనవరి 5.—

బెంగాల్ శాసనసభ ఫిబ్రవరి 1 వ తేదీ నుండి సమావేశం అవుతుంది.

కలకత్తాలో 16గురి అనాథలమరణం

కలకత్తా, జనవరి 5:—

వివిధ వైద్యశాలలలో నిన్న 16 మంది వ్యాధిగ్రస్తులైన అనాథలు మరణించారు. 25 గురిని కొత్తగా ఆసుపత్రులలో చేర్చుకున్నారు. 13 గురిని చికిత్సచేసి పంపించేశారు.

'స్వతంత్ర స్పెయిన్ ప్రభుత్వం'

మెక్సికోలో ఏర్పాటు మాస్కో ఆశీస్సులు

బ్యూనోస్ఐరిస్, జనవరి 5.—

మాస్కో, ఆశీర్వాదములతో త్వరలో ఒక 'స్వతంత్ర స్పెయిన్ ప్రభుత్వం' మెక్సికోలో ఏర్పడనున్నదని వినికిడి. మెక్సికోలోగల స్పెయిన్ ప్రవాసులు దాని నిర్మాతలు. ఈ ప్రభుత్వస్వరూపం కమ్యూనిస్టు కాపట. ప్రపంచమంతటా ప్రజాతంత్ర ప్రభుత్వములకు మద్దతుయివ్వడమే ప్రస్తుతం రష్యనుప్రభుత్వ రాజనీతి.

రష్యారంగంనుండి స్పెయినుసేన పోలేదు

సోవియటు వార్తాసంస్థ ప్రకటన

లండను, జనవరి 5:—

స్పెయిను రష్యారంగానికి పంపిన సేనల పేరులు మారినవే గాని, స్వదేశానికి మరలిపోలేదని సోవియటు వార్తాసంస్థ సేడు ప్రకటించింది. రష్యారంగంలో స్పెయినుసేన ప్రస్తుతం లేదనీ, ఇదివరకు పంపబడిన బృందము లుపసంహరింపబడినవనీ స్పెయిను ఆధికారులు చేసిన ప్రకటన సత్యంకాదని సోవియటు వార్తాసంస్థ వాదం. శుద్ధఖైదీగా పట్టుబడిన ఒక స్పెయినుసైనికుడు వెల్లడిజేసిన సంగతులు ఆధారంగా ఆ వార్తాసంస్థ ఉదహరించింది.

బెసెరేబియాలోనుండి జనం ఖాళీ

అంకారా, జనవరి 5.—

బెసెరేబియానుండి యుద్ధసన్నాహములకు సంబంధించిన ప్రజలందరు తరలిపోవలసిందని రుమేనియాప్రభుత్వం ప్రకటించిందట. డ్నీస్టర్ నదితీరములందు జర్మనులు దుర్గశ్రేణిని నిర్మిస్తున్నారట.

జర్మనీకి రహస్య ఆయుధం 'నాస్తి'

1944 లో శత్రుసంకల్పం

లండన్, జనవరి 5:—

1944 లో జర్మనీ డెబ్బుతీయబడానికి సన్నాహపడుతున్నట్లు జర్మను రేడియోలో వ్యాఖ్యాత ప్రకటించాడు. ఐతే ఇందులోనుగాను జర్మనీ రహస్యాయుధము లేమో దాని వుంచినదన్న మాట నిరాధారమనీ, కారణలేశేవలం గట్టిపట్టుగల సంఘటనాశక్తి ప్రదర్శనం మూలముననే జర్మనీ ముందు పురకగలదని ఉద్దేశించి మిలిటరీవర్గములలో అనుకరుంటున్నారట.

పురపాలక సంఘం

ప్రాథమిక విద్యా బడ్జెటులో సుమారు రు. 9000 లోటు

(సూ॥ విలేఖరులు వద్దనుండి)

హిందూపురము, జనవరి 4:—

నిన్నటిరోజు సాయంత్రము స్థానిక పురపాలకసంఘ సమావేశము జైన్ ఛేర్మెన్ గారగు శ్రీ భూపాళం వెంకటసుబ్బయ్య గారి అధ్యక్షతను జరిగెను.

1944-45 సంవత్సరపు ప్రాథమిక విద్యా బడ్జెటులో సుమారు 9000 రూపాయలు లోటు వచ్చుచున్నందున సదరీలోటును భర్తీచేయుటకై నూతన పన్నులను విధించు విషయములో సంఘసభ్యులలో తీవ్రవాదోపవాదములు జరిగెను. సుమారు 2½30 ఘంటలు పై విషయమై చర్చ జరుపబడి, పై బడ్జెటు ఉపసంఘమువారు ప్రతిపాదించిన తీర్మానము మెజారిటీతో ఆమోదింపబడెను.

సదరి రిపోర్టుమటుకు రెండు సంవత్సరములుగా నిలిపివేయబడినట్టి హౌజరు మరియు డ్రెయినేజు పన్నును మరల విధింపుటకు బదులుగా, ఈ మునిసిపాలిటీలోని 15 మంది ఉపాధ్యాయులను తొలగించుటకును, కొన్ని పాఠశాలలు మరియు హయ్యరు ఎలిమెంటరీ తరగతులు తీసివేయుటకును, నూతన రైజగు పోస్టును తొలగించుటకును తీర్మానించబడెను.

మరియు ప్రస్తుతము విద్యుచ్ఛక్తికి సంబంధించిన సామానుల సరఫరు విపరీతముగా పెరిగినందున ప్రభుత్వమువారి ఉత్తరువు ప్రకారము విద్యుచ్ఛక్తి పన్నును 25% ఎక్కువ చేయబడెను.

చిత్తూరు జిల్లాబోర్డు - సభ్యత్వం పొడుగింపు

మదరాసు, జనవరి 6:—

చిత్తూరు జిల్లాబోర్డు సభ్యుల ఉద్యోగ కాలపరిమితిని 1944 సం॥ నవంబరు 1 వ తేదీవరకు పొడుగించుచు, ప్రభుత్వమువారు ఈ వారం గజెటులో ప్రకటించిరి.

బెంగాల్ క్షామం: ట్రినిడాడ్‌నుండి సహాయం

పూనా, జనవరి 5.—

ట్రినిడాడ్‌నుంచి భారతీయులు బెంగాలు క్షామనివారణార్థం 1000 పౌనులు విరాళం పంపించారు. ఇంతవరకు మొత్తం వీరు పంపించిన 5000 పౌనులవుతుంది.

అమృతసరు హిందూమహాసభ

చేపాటి సుబ్రహ్మణ్యముగారి స్టేటుమెంటు

నంద్యాల, జనవరి 5:—

శ్రీ చేపాటి సుబ్రహ్మణ్యముగారి లిఖితమగు ప్రకటనము:—

హిందూమహాసభా ఆంధ్రనాయకులు కొందరు, అమృతసరు హిందూమహాసభా ఆహ్వానసంఘమువారి అలంకృతిని వెల్లడించినట్లు వింటిని. కాని అది అబద్ధము. జరిగినది ఆంధ్రరాష్ట్ర అధ్యక్షునికి జరుగని సన్మానము పొరపాటువల్ల సేగాని ఇతరులు కారు. ఇతరవిధంగా మర్యాద అనుసంధించి జరిగినది.

కాంగ్రెస్‌తో లీగ్ రాజీకి ప్రయత్నించాలి

జిన్నాగారికి డాక్టర్ లతీఫ్ సలహా

హైద్రాబాద్, జనవరి 5:—

"భారతదేశ విభజన అనివార్యమైతే దాన్ని అంగీకరించి మనకు వీలుగా చేసుకోవడమే విశేషమైన పద్ధతి. అన్నింటికంటే పెద్దదయిన రాజకీయపక్షం కాంగ్రెస్ విభిన్న కూటముల కలయికను అంగీకరించినది. ఈ చిన్న చిన్న కూటములు కొంత స్వాతంత్ర్యాన్ని పొందివుండడానికి యూనియన్‌లో నుంచి విడిపోవటానికి హక్కు నూ కలిగివుండేటట్లు ఆనీ కూడా కాంగ్రెస్ నిర్ణయం చేసింది. ముస్లింలీగ్ కేంద్రంలోవుండే ప్రభుత్వాన్ని మాత్రం గాఖరాపడుతోంది. కాని తాత్కాలిక ప్రభుత్వవిభాగం గూర్చి లాహోర్‌లో గావించిన తీర్మానంలో అట్టి కేంద్రాధికారానికి స్థానం వున్నదనే వుంది. ముస్లింలు, కేంద్రాధికారాన్ని నివారించలేరు."

అని డాక్టర్ అబ్దుల్ లతీఫ్‌గారు 'పాకిస్తాన్ వ్యవహారం' అనే గ్రంథం పీఠికలో వ్రాస్తున్నారు.

ముందుముందుపోవు కేంద్ర ప్రభుత్వస్వరూపము అందరికీ అంగీకారంగా వుండితీరుతుందని అసలు దాని స్వరూపాన్ని సూచించవలసింది లీగ్ అనీ లతీఫ్‌గారు అంటున్నారు.

ప్రతిష్ఠమీద నిలుబడక, తాత్కాలిక భవిష్యత్ రాజ్యాంగవిభాగం గురించి కాంగ్రెస్‌తో రాజీ సంప్రతింపుల ప్రారంభించాలని డాక్టరు లతీఫ్‌గారు హెచ్చరించారు. ఈ రెండు ప్రధాన రాజకీయ పక్షాల మధ్య అంగీకారం కుదిరితే ప్రతిష్ఠంభన సుజాయగా సరిగా పరిష్కారం అవుతుందని లతీఫ్‌గారి నమ్మకం. (యు. పి.)

కార్మిక నాయకుల దేశబహిష్కరణ

మైసూరు సంస్థానపు ఉత్తరువు

బెంగుళూరు, జనవరి 5:—

ముగ్గురు కార్మిక నాయకులను సంస్థానపు హద్దులు దాటి తక్షణం వెళ్ళిపోవలెనని మైసూరు ప్రభుత్వం నేడాజ్ఞాపించింది. ఈ ముగ్గురు పరబ్రహ్మం, పెరుమాళ్, ఫిలిప్. బెంగుళూరు సెంట్రలు జైలులో ఇండియారక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలో వుండిరి. వీరిని జైలులోనుండి విడిచిపెట్టమని ప్రభుత్వం జైలుఅధికారులకు ఉత్తరువు పంపింది. సంస్థానంలో ప్రవేశించవద్దని కార్మికనాయకులను ఆదేశించింది.

సాంఘిక విద్వేషం

పెషావరు, జనవరి 5:—

ఇటీవల హజారీపూర్‌లో జరిగిన సాంఘిక కలహం చాల అసహ్యమైనదనీ, అట్టిది ఇకముందు ఎన్నడూ జరుగరాదనీ, సరిహద్దు రాష్ట్రంలో అందరు అన్నదమ్ముల వలె వర్తించే వారని తను గర్వంగా చెప్పుకోగలననీ ప్రధాని సర్దారు ఔరంగజేబ్ ఖాన్ నేడు హజారీపూరులో జరిగిన ఒక సభలో ప్రసంగించాడు.

బందరులో 144 సెక్షన్ (ఒకసవరణ)

బందరు, జనవరి 4:—

ఈ నెల 3 వ తేదీ పత్రికలలో పై శీర్షికను ప్రచురించిన బందరు సబు డివిజనల్ మేజస్ట్రేటు గారి ఉత్తర్వును ఈ దిసవవిధముగా చదువవలెను.

6 వ తేదీ శుక్రవారం సుక్కోటి ఏకాదశిరోజు ఉదయం 3 గంటలనుంచి సాయంత్రం 4 గంటలవరకు హిందువులు ఉత్సవములు చేసుకోవచ్చు. హిందువుల ఊరేగింపులు మసీదులు, పంజాలవైపు వెళ్లరుగవు వాటికి ఇరువైపుల 100 గజములు మేళములు వాయించరాదు. నేట్లు లేని మందిరములలో పెండాలులలో సుళ్లలో హిందువులు భజనలు మేళములు జరుపుచుండగా, పీర్లు ఆభారి వెళ్లేయెడల హిందువులు ఆ సమయమున మేళములు ఆపవలెను. పీర్లు వెళ్లిన తర్వాత మేళములు చేసుకోవచ్చును. 6 వ తేదీ సాయంకాలము 4 గంటలనుంచి హిందువులు తమ ఉత్సవములను ఆపివేయవలెను. ఈ ఉత్తరువుకున్ను నాగాళాధు హత్యల కున్ను సంబంధంలేదు.

చేనేత వస్త్రాల కంట్రోలు

సలహాసంఘం ఉండాలి

ఢిల్లీ, జనవరి 4:—

బట్టల నేతపరిశ్రమ సలహామండలి బొంబాయిలో 10-1-44 తేదీనుంచి 14-1-44 తేదీవరకు జరుగును. బట్టల సరకు రవాణా సౌకర్యమును గూర్చి అప్పుడు చర్చిస్తారు. అదిన్నీగాక చేనేత పరిశ్రమను గూర్చి ప్రత్యేకంగా ఒక సలహాబోర్డు ఉండవలెనని కోరుచున్నారు. చేమగ్గముల మీద బట్టలను నేయువారికి బట్టలధర గిట్టుబాటుగా (మిల్లు బట్టలతో పోటీగా) ఉండుటకొరకై చేమగ్గాల వారికి సప్లయిచేసే నూలు ధరను వీలుగా నిర్ణయించాలి.

అద్దకపు రంగులను సప్లయిచేయుటనుగూర్చి ఆలోచించాలి. సప్లయిచేయబడే సరకు ప్రమాణమునుకూడా నిర్ణయించాలి. చేనేత వస్త్రముల సరకును విక్రయించే వ్యాపారస్థులు తెప్పించినయెడల, తెప్పించిన ఆ సరకును ఎంతకాలం తమవద్ద ఉంచుకోవచ్చుననే విషయంకూడా చర్చింపబడును. ఈ సలహాసంఘము మీటింగునకు ఇండియా గవర్నమెంటు తరఫున హైదరాబాదు గారును హెచ్ యం. పటేలుగారును హాజరయ్యెదరు. వస్త్రముల రవాణా సరఫరాలు గూర్చి వ్యాపారసంఘమును ప్రత్యేకంగా ఏర్పాటు చేయు విషయమై ఆలోచిస్తారు. ఈ విషయమై సర్ శ్రీరాంకు నాయిస్ గారు 10 సం॥ల క్రిందట సూచించి యుండిరి. వస్త్రవ్యాపారమును వడిపించే వ్యాపారసంఘములవారే ఇదివరలో ఇండియాలోని మిల్లుల తాలూకు విదేశరవాణా వస్త్రముల సరకులో నూటికి 80 వంతు కొనుక్కొని రవాణాచేయుండిరి. మిగిలిన నూటికి 20 వంతు బట్టల మిల్లు వ్యాపారస్థులే తమంతట తాము రవాణా చేయుచుండిరి. దక్షిణాఫ్రికాకు, మధ్యప్రాచ్యరాజ్యాలకు రవాణాలు అగుచుండెను. అయితే, విదేశ రవాణా వ్యాపారమంతయును ఒక్క వ్యాపారసంఘానికే సర్వాధికారంగా ఒప్పజెప్పడం మంచిదేనా? ఈ వ్యాపారసంఘములో నాకారహితులే వ్యాపారసంఘమువారి కెంత వాటా యుండవలెను? బట్టలమిల్లు వ్యాపారస్థుల కెంత వాటా యుండవలెను? ఈ విషయాలన్నీ బొంబాయిలో సమావేశమగు సలహామండలివారు చర్చిస్తారు. కాని, యిప్పుడు గుడ్డలకున్న ధరలనుబట్టి దూరప్రదేశాలైన దక్షిణాఫ్రికాలోనివారున్నూ మధ్యప్రాచ్య రాజ్యాలవారున్నూ యీ ధరలకు సరకును ఇండియానుంచి తెప్పించుకోగలరా? ఈ ధరలవిషయమై నిర్ణయములు చేయుటకు దక్షిణాఫ్రికాలోని దిసుమతిదారులతోను, మధ్యప్రాచ్యరాజ్యాలలోని దిసుమతిదారులతోను సంప్రతింపులు జరగాలి. అటుపైన ధరలు అనుకూలంగా నిర్ణయం కావాలి. (స్వ. వి.)

ఉన్ని వస్త్రముల కంట్రోలు

ఢిల్లీ, జనవరి 4.—

ఉన్ని వస్తువులను సర్కారువారు కంట్రోలు చేయదలచుకున్నారు. అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే ఉత్తరువులు జారీ చేయబడును. సర్కారువారి లైసెన్సుపొందినవారు మాత్రమే ఉన్నిసరకులను అమ్మవలెను. సామాన్య జనానికి కావలసిన ఉన్ని బట్టల సరకు అనగా, ఫ్లానెలుగుడ్డలు, ఉన్ని అల్లికగుడ్డలు కంబళ్లు శాలువలు యీవగైరా సరకును గవర్నమెంటువారే తమ వశములోనికి తీసికొని, తమ లైసెన్సు వ్యాపారస్థుల ద్వారా అమ్మించెదరు. ఈ విషయమై తగిన ఏర్పాట్లు చేయుటకు ఇండియా గవర్నమెంటు వారి సివిలుసప్లయి డిపార్టుమెంటు వారు ఉన్ని వస్త్రముల వ్యాపారస్థులతో సంప్రతింపులు జరిపియున్నారు. ఉత్తర హిందూస్థానంలోని ఉన్ని వస్త్రముల మిల్లులలోని సరకు యావత్తూ కంట్రోలు చేయబడును.

పావలా నాణెములు చెల్లుతాయి

ప్రభుత్వ ప్రకటన

మదిరాసు, జనవరి 6:—

నిక్కలు పావలాలున్ను 1940 సం॥లో ముద్రించిన సాదాకాపుకల అంచుగల పింజి నాణాలున్ను, ఆరవబార్జి శిఖాముద్రగల అర్ధరూపాయలున్ను చెల్లవని అభిప్రాయం ప్రజలలో వ్యాపించియున్నది. కాని ఇది దురభిప్రాయం.

అన్నివరకాల సర్కారు పావలాలు చెల్లదగినవై యున్నవి.

1940 సం॥లో ముద్రించిన అర్ధరూపాయలు కూడా (కొత్త సెక్యూరిటీ నాస్కు అంచు ఉన్నప్పటికీ లేక పోయినప్పటికీ చెల్లదగినవై యున్నది.

1940 సంవత్సరం పూర్వం ముద్రించిన (11/12 అంచు వండిగల) అర్ధరూపాయలు మాత్రం చెలామణిలో ఉండజాలవు.

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T., Madras.